# కోటిరూపాయల పంజరం

ప్రఫుల్లచంద్ర



పాలకడలిలో లంకంత ఫోమ్ బెడ్ మీద గోధుమ వన్నె త్రాచులా పవళించి వున్న మృదులను చూసి

"అమ్మా, మృదూ! బాగున్నావా తల్లీ!" అంటూ లోనికొచ్చింది అమ్మ.

చటుక్కున లేచి కూర్చుని "వచ్చావా, తల్లీ!" అంది మృదుల.

ఆ స్వరంలోని వెటకారాన్ని పట్టించుకోకుండా గది వైభవాన్ని తిలకిస్తూ మంచం మీద కూర్చుంది జానకమ్మ. ఆమె వెనకనే వచ్చిన శ్రీరాం పరిస్థితీ అంతే. గదిలోని ఫర్నిచర్, ఫిట్టింగ్స్, పెయింటింగ్స్ అన్నీ డాబుగా, దర్పంగా వున్నాయి.

పెళ్ళి చేసి అత్తవారింటికి పంపిన ఆరునెలలకు తీరిక చేసుకొని వచ్చిన తల్లిదండ్రులు కూతురి యోగ క్షేమాలు అడగడం మరిచిపోయి గదివైభవాన్ని తిలకిస్తోంటే - మృదుల వాటి ఖరీదులు వివరించింది.

మూడు ప్రతిబింబాలు కనిపించే విధంగా బెల్జియం అద్దాలు అమర్చిన డ్రెస్సింగ్ టేబుల్ మూడు లక్షలు. ఆ టేబుల్ మీదున్న ఐదు రకాల క్రీములు ఐదు రకాల దువ్వెనలు, స్ప్రేలూ - లక్ష రూపాయిలు. ఇటలీ నుంచి తెప్పించిన షాండిలియర్ పాతిక లక్షలు. వార్డ్ రోబ్ లోని బట్టల సంగతి చెప్పనే అక్కర లేదు. ఆ గదిలోని లైట్లు, ఏసి, చివరకు మంచం కూడా రిమోట్ కంట్రోల్‌తో పనిచేసేవే. ఉన్న చోటు నుంచి కదలకుండా రిమోట్ బటన్ నొక్కి లైట్లు వెలిగించవచ్చు. ఆర్పవచ్చు. ఏసి పని చేయించవచ్చు. డ్రెసింగ్ టేబుల్, వార్డ్ రోబ్‌లను మంచం వద్దకు రప్పించవచ్చు!

"ఇది కోటి రూపాయిల పంజరం!" అని నవ్వింది మృదుల. జీవం లేని నవ్వు!

ఆ స్వరం విని ఉలిక్కిపడింది జానకమ్మ.

శ్రీరాం దృష్టి ఇంకా షాండిలియర్ మీదనే వుంది. దానిలో వందకు పైగా వున్న గాజు ఫలకాల్లో కనిపిస్తున్న తన ప్రతిబింబాన్ని చూసుకొని మురిసిపోతున్నాడు. కూతురుకి ఇంత గొప్ప సంబంధం చేసినందుకు ఎంతో గర్వంగా ఉందాయనకు షాండిలియర్ లాగానే ఆయన ఆలోచనలూ గుత్తులు గుత్తులుగా వేలాడుతున్నాయి.

ప్రేమా దోమా అంటూ తను తెచ్చిన సంబంధాని కెన్ని వంకలు పెట్టింది మృదుల! ఎంత రభస చేసింది! అయితే రభసలో తను మాత్రం తక్కువ తిన్నాడా?! కూతురు చేతికి పిస్తోలు యిచ్చి - నన్ను చంపేసి తర్వాత నీ యిష్టం వచ్చినట్టు చేసుకోమని ఓవర్ యాక్షన్ చేశాడు. దాంతో మృదుల దిగి వచ్చి పెళ్ళికి అంగీకరించింది. ఇప్పుడు వైభోగాలు అనుభవిస్తోంది! "ప్రేమట! ప్రేమ!" వంకరగా



## పూర్ సమీరా

సమీరారెడ్డి మంచి ఆఫర్స్ అన్నీ వదులుకొని చివరికి సల్మాన్ తమ్ముడు సొహైల్ ఖాన్ నటించి, దర్శకత్వం వహించిన 'మైనే దిల్ తుజ్‌కో దియా' ఫ్లాప్ అవడంతో నిరాశ చెందకుండా ఇంటర్నెట్‌లో రకరకాల స్టిల్స్‌లో తీయించుకున్న ఫొటోలు, మెసేజెస్ ఫ్లాష్ చేస్తూ నిర్మాతల దృష్టిని ఆకర్షించాలని ప్రయత్నిస్తోందట. సొహైల్ తనతోపాటు సమీరాను కూడా ముంచేశాడు అంటోంది బాలీవుడ్. పూర్ సమీరా!

నవ్వుకున్నాడు శ్రీరాం.

"అల్లుడుగారు లేరా?" అడిగింది జానకమ్మ.

"ఈ రోజు మంగళవారం కదూ! ఈ నంబర్‌కి ఫోన్ చెయ్యి. అదృష్టం బావుంటే దొరకవచ్చు" అంటూ సెల్ ఫోనూ, నంబరూ యిచ్చింది మృదుల.

"బుధవారం అయితే మరో నంబరా?" నవ్వుతూ అడిగింది జానకమ్మ.

"రోజుకో నంబరు! ఒక్కోసారి రోజుకి రెండు మూడు నంబర్లు!"

ఆ స్వరం విని ఉలిక్కిపడిన జానకమ్మ కూతురు వైపు పరిశీలనగా చూసింది గాని మంచు తెర కప్పేసినట్లు ఆ ముఖంలో ఏ భావమూ కనిపించలేదు.

"ఇన్ని ఫోన్‌లున్నాయంటే - అల్లుడుగారు నా కంటే గొప్ప బిజినెస్ మాన్ అన్నమాట!" సంబర పడ్డాడు శ్రీరాం.

"మీ కంటే ఘనుడే!" ఛెళ్ళున అంది మృదుల.

తర్వాత భోజనాల గదిలో - విదేశాల నుంచి తెప్పించిన విటమిన్ బియ్యం, బెంగుళూరు నుంచి తెప్పించిన కూరగాయలతో - ఐదు వందల రూపాయిల భోజనం చేస్తూ "ఓ హో ఏం వైభోగం!" అనుకున్నాడు శ్రీరాం.

అల్లుడుగారింటిలో రెండు రోజులున్నా ఆయన దర్శనం మాత్రం కాలేదు. అందుకు విచారిస్తూనే జానకమ్మ, శ్రీరాం స్వగృహానికి వచ్చేశారు.

"ప్రేమా, గీమా అంటూ మొదట శలించినా, ఇప్పుడు చూడు, మృదు ఎంత సుఖంగా ఉందో! డబ్బున్నా, డబ్బు యిచ్చే దర్పం అన్నా చీదరించుకునే మృదు యిప్పుడు డబ్బు భాషే మాట్లాడుతోంది! గమనించావా?" అంత గొప్ప సంబంధం తెచ్చిన తన సామర్థ్యానికి తనే మురిసిపోతూ అన్నాడు శ్రీరాం.

నిశ్చలంగా భర్త ముఖంలోకి చూసి "అది సుఖ పడడం లేదండీ! మారి పోనూ లేదు. అవి హృదయం లోంచి వచ్చిన మాటలు కావు. పెదవులు రువ్విన వ్యంగ్య బాణాలు. దాని నవ్వులో జీవం లేదు. నడకలో జవం లేదు. మీరే గమనించలేదు" అంది జానకమ్మ.

అలవాటు ప్రకారం భార్య మాటల్ని కొట్టి పారేశాడు శ్రీరాం.

"మీ తల్లీ కూతుళ్ళ కేం మాయరోగమో గాని ఎడ్డెం అంటే తెడ్డెం అంటారు" అని విసుక్కుంటూ కంపెనీకి వెళ్ళిపోయాడు.

వారం రోజులు గడిచాక పుట్టింటి కొచ్చిన మృదుల "డాడీ! మీ మాణిక్యం గారికి పాతిక లక్షలు కావాలట!" అంది.

ఈ మాణిక్యం ఎవరో అర్థం కాలేదు శ్రీరాంకి.

"అదే డాడీ! రత్నం లాంటి వంశం. మాణిక్యం లాంటి కుర్రాడు అని పొగుడుతూ వుంటావు కదా అల్లుడిని! ఆయనే" అంది మృదుల.

"అల్లుడికంత అవసరం ఏమొచ్చింది?"

ఆయన్నే కనుక్కోమన్నట్లు నంబర్లు నొక్కి ఫోన్ యిచ్చింది తండ్రికి.

అడిగితే బాగుండదేమోనని ఫోన్ ఆఫ్ చేసి కూతురుకి పాతికా యిచ్చి పంపాడు శ్రీరాం. మరో నెల తిరగగానే ఈసారి యాభై లక్షలు కావాలంటూ వచ్చింది మృదుల.

శ్రీరాంకి సర్రున కోపం వచ్చింది. తనెంత బిజినెస్ మాన్ అయినా నిలుచున్న పాటున లక్షలు కుమ్మరించడం సాధ్యం కాదు కదా. అల్లుడి కంత అవసరం ఏమిటో! ఇచ్చిన డబ్బు తిరిగొస్తుందా?

ఈసారి మాత్రం మృదుల యిచ్చిన నంబరుకి ఫోన్ చేశాడు.

"ఆయన లేరండీ!" ఆడ గొంతు... మరో ప్రశ్న అడిగేలోగా ఫోన్ కట్ ఎవరు మాట్లాడారు? పని మనిషా? సెక్రటరీయా?

"పనిమనిషీ కాదు, సెక్రటరీ కాదు... కాల్‌గరల్?" చెప్పింది మృదుల.

నిర్ఘాంతపోయాడు శ్రీరాం.


"ఆయన నీకంటె ఘనుడని చెప్పాను కదా. బిజినెస్‌లో కాదు డాడీ! మధువు, మగువ విషయంలో! నీది చాటు మాటు వ్యవహారం అయితే ఆయనదంతా బాహాటమే" ఛెళ్ళుమంటూ బెడ్ రూంలోకి వెళ్ళిపోయిందామె.

షాక్ అయి సోఫాలో కూలబడ్డాడు శ్రీరాం. బిజినెస్ బిజీలో విశ్రాంతి కోసం అప్పుడప్పుడు చప్పరించడం, కాల్ గరల్స్‌తో కాలక్షేపం తప్పు కాదని ఆయన అభిప్రాయం. ఈ గుట్టు ఎవరికీ తెలియదని ఆయన నమ్మకం. అయితే యిప్పుడు కన్న కూతురే కట్టుకున్న దాని ఎదుట రట్టు చేయడంతో తల తీసేసినట్టుంది ఆయనకు.

"అమ్మాయి సుఖంగా లేదంటే నమ్మలేదుగా! బలవంతం పెళ్ళి చేసిన మీరే దాని సంసారం చక్కదిద్దండి" రుసరుసలాడుతూ జానకమ్మ కూడా వెళ్ళిపోయాక ఆలోచనలో పడ్డాడు శ్రీరాం.

బలవంతం పెళ్ళికి ప్రతీకారంగా మృదుల తన కాపురాన్ని తానే కూల్చుకుంటున్నదా అన్న అనుమానం కలిగిందాయనకాక్షణంలో అసలే తిక్కముండ!

ఆ సాయంకాలం పదిలక్షలే చేతిలో పెట్టి



- డా॥ వాస్తురత్న ప్రసాదరడ్డ



# అద్దాలు - నవ్వే బొమ్మలు

## వాస్తు దోషం లేకుండా మీ ఇళ్ళను నిర్మించుకోండి, ఆరోగ్యంగా - ఆనందంగా జీవించండి

ఒక ఇంటిలోని గృహస్థులు ఆరోగ్య విషయంలోనో లేక వ్యాపార ఆర్థిక విషయాల్లోనో యిబ్బందులకు గురి అయినప్పుడు మాత్రమే తమ ఇళ్ళల్లో వాస్తు దోషం వున్నట్లు గ్రహిస్తారు. సిద్ధాంతి గార్ని పిలిస్తే ఫీజు, ఆపైన ఏదో ఒకటి పడగొట్టి కట్టడం, ఖర్చులు యివన్నీ వద్దు బాబూ అనుకుంటూ తేలిక మార్గాలు కొరకు అన్వేషిస్తున్నారు. పురాతన కాలంలో ఎక్కడో ఒక దేశంలో వారి పద్ధతిలో నిర్మింపబడే నమూనాలు గల ఇళ్ళకు మాత్రమే అన్వయించే సిద్ధాంతాలను నేడు మనం నాగరీకముగా నిర్మించే వాటికి జత చేస్తూ కొందరు గృహస్థులను మోసం చేస్తున్నారు. అమాయక గృహస్థులు వాటిని నమ్మి తేలికగా పని అవుతుందనే నమ్మకంతో అద్దాలను, బొమ్మలను తెచ్చి పెట్టుకుని, రోజా వాటిని చూస్తూ కాలయాపన చేసుకుంటూ దోషాన్ని పెంచుకుంటున్నారు. అలాంటి బొమ్మలు అమ్ముకునే వాళ్ళకి ఆర్థిక లాభం తప్ప వాటిని నమ్మిన వాళ్ళకి ఎలాటి ప్రయోజనం కలగడం లేదని ఎందరో స్వయంగా తెలిపిన యదార్థం మీకు తెలియజేస్తున్నాను. వాస్తుకు అనుకూలంగా మార్పులు చేయకుండా కేవలం అలాంటి బొమ్మలతో పూర్తి అభివృద్ధి చెందిన వారెవరైనా వుంటే బహిరంగంగా ప్రకటనలు యివ్వమనండి. ఒక స్థలంలోని ఈశాన్యం మూల గదుల నిర్మాణం లేక మెట్లు గల ఇంటిని వాస్తు చక్రాలు ఏ విధంగా అభివృద్ధిని ఇవ్వగలవో ప్రతి ఒక్కరూ నిశితంగా ఆలోచించండి.

(మిగతా పై వారం)

కూతుర్ని సాగనంపుతూ "ఇంక డబ్బు కోసం రాకు" అన్నాడు.

"ఆ విషయం మీ మాణిక్యానికి చెప్పు" అంటూ కారెక్కింది మృదుల.

✳ ✳ ✳

వారం రోజులు గడిచాక నమ్మకస్తుడైన డిటెక్టివ్ - తన రిపోర్ట్ పంపాడు శ్రీరాంకి.

వ్యాపారాన్ని ఇతరులకు అప్పగించేసి అల్లుడు తెగతాగుతూ కాల్‌గరల్స్ యిళ్ళలో పడి దొర్లుతున్నాడట! తాగిన మైకంలో - పెళ్ళాం నా పక్కలోకి రావడం లేదు. నేనేం చెయ్యను! అని ఏడుస్తున్నాడట. అందరి ఎదుటా వాళ్ళు భార్యాభర్తల్లాగ నటిస్తున్నా మృదుల యింకా కన్యగానే ఉందట. అదీ రిపోర్ట్ సారాంశం.

ఆ రిపోర్ట్‌ని భార్య మీదకు విసరికొట్టి "తిక్కముండ! తిక్కముండాని! మాణిక్యం లాంటి అల్లుడిని కాల్చుకు తింటోంది. సంసారం నాశనం చేసుకుంటోంది." అని ఎగిరెగిరి పడ్డాడు.

మరో వారం గడిచాక యింకో పాతిక లక్షల కోసం యింటి కొచ్చిన మృదుల మీద విరుచుకు పడ్డాడు. "అల్లుడు తాగుబోతు, వ్యభిచారి అయ్యాడంటే అందుక్కారణం నువ్వు కాదూ? నా మీద కక్ష తీర్చుకోడానికిదేనా మార్గం?"

మృదుల ఆ అరుపులకు అదరలేదు, బెదరలేదు. నిటారుగా నిలబడి కళ్ళలోకి సూటిగా చూస్తూ నిశ్చలంగా అంది "ఏ తండ్రి అయినా - గుణవంతుడు, సమర్థుడు, మంచివాడు అల్లుడుగా రావాలని కోరుకుంటాడు. నువ్వు అన్నీ తెలిసిన సర్వజ్ఞుడువి కదా! ఎవరి మాటా వినవు. నీకు తోచిందే కరక్ట్! నువ్వు చెప్పిందే రైట్! పెళ్ళికి ముందే నీ మాణిక్యం తాగుబోతు, తిరుగుబోతు అని నీకు తెలిసినా - నువ్వు కూడా అలాంటి వాడివే కాబట్టి - అదో స్టేటస్ సింబల్‌గా మురిసిపోయి అంటగట్టావ్! అమ్మ - సతీసుమతి లాగ అన్నీ భరించే నిన్నటి మహిళ. కాని నేను నేటి మహిళను! నోరు మూసుకొని పడివుండను. తొలిరాత్రే అతనికి చెప్పేశాను. వైద్య పరీక్ష చేయించుకొని ఎయిడ్స్ లేదని నిర్ధారించుకొని రమ్మని! మగ మహారాజు కదా, మండి పడ్డాడు. చెంప ఛెళ్ళుమనిపించాడు. కరాటేలో శిక్షణ పొందిన దాన్ని. కుప్పిగంతులు వేయవద్దని ఒక్కటంటే ఒక్కటిచ్చాను. అంతే. ఇంతవరకూ మళ్ళీ కిక్కురుమన లేదు" చకచకా కిచెన్‌లోకి కాబోలు వెళ్ళిపోయింది.


మ్రాన్పడి పోయాడు శ్రీరాం. అల్లుడికి నిజంగా ఎయిడ్స్ ఉందా? లేక మృదుల కక్ష కొద్దీ ఉన్నవీ లేనివీ చెబుతోందా! తలపట్టుకొని ఆలోచిస్తూ ఉండిపోయాడు.

యదాలాపంగా మృదుల వచ్చి ఏదో డబ్బా సోఫా ప్రక్కన పెట్టుకొని తండ్రి ప్రక్కనే కూర్చుంది.

కూతురు భుజం మీద చేయి వేసి మృదువుగా హితబోధ మొదలు పెట్టాడు శ్రీరాం. "పెళ్ళికాక ముందెలా వున్నా, పెళ్ళయాక అందరూ మారి పోతారు. అతనికి ఎయిడ్స్ అనేది నీ అనుమానమే గాని నిజం కాకపోవచ్చు. రంధి చేసుకొని కాపురం కూల్చుకోకు. ఇంట్లో లభించని సుఖాన్ని బయట వెదుక్కోవడం సహజమే. సమస్యని మరింత జటిలం చేసుకోక సహనంతో సహకరిస్తూ అతనిని మార్చుకోడానికి ప్రయత్నించు. అదే భారత నారి ధర్మం"

"మరి భారత పురుషుని ధర్మం ఏమిటి డాడీ?! తాగి తందనాలాడి, వ్యభిచరించి కుష్టు రోగంతో కదల లేని స్థితిలో కూడా భార్య నెత్తికెక్కి ఫలానా వేశ్య వద్దకు తీసుకెళ్ళు - అనడమా? చెప్పుడాడీ, చెప్పు!" ఖస్సుమంది మృదుల. జవాబు చెప్పలేక తలవంచుకున్నాడు శ్రీరాం.

"నీ మీద ఆధారపడి నీ యింట్లో వున్నంత కాలం నన్ను శాసించి, నా ప్రేమని తుంచేసి నా మెడ విరిచి పెళ్ళి చేసే హక్కు నీకుందని





### సోనాలి ఎంగేజ్‌మెంట్

*అక్టోబర్ 11వ తారీఖున కరిష్మా, అభిషేక్‌ల ఎంగేజ్‌మెంట్ జరుగుతుందనుకుంటే అదికాస్తా కాన్సిల్ అయ్యింది. కరీనా విదేశాలనుంచి రావడానికి వీలుకుదరకపోవడంతో అక్క కరిష్మా ఎంగేజ్‌మెంట్ పోస్ట్‌పోన్ అయింది. కానీ అదే రోజున సోనాలి బింద్రే రెండేళ్ళుగా ప్రేమిస్తున్న ప్రియుడు గోల్డీబెహల్‌ల ఎంగేజ్‌మెంట్ జరిగింది. అంటే సోనాలి కూడా త్వరలో మిసెస్ సోనాలి కాబోతోంది.*

భావించావు. కాని పెళ్ళి చేసి పంపేశాక నీ బాధ్యత తీరిపోయింది. నేనిప్పుడు పరాయి వ్యక్తిని. నన్ను శాసించే హక్కు నీకింక లేదు." అంటూ చటుక్కున లేచి - దగ్గరకు రావద్దని హెచ్చరిస్తూ - సోఫా ప్రక్కన పెట్టిన డబ్బాలోని పెట్రోలు ఒంటి మీద పోసుకొని అగ్గి పెట్టె తండ్రి మీదకు విసిరి -

"ఒక్క పుల్ల వెలిగించి నా మీద పడెయ్యి డాడీ! భర్త అందించే ఎయిడ్స్‌తో రోజూ కొంచెం కొంచెం చచ్చేకంటే నాన్న అంటించే అగ్గి పుల్లతో భగ్గున చావడం నయం కదా!" ఖంగుమంది మృదుల స్వరం.

జానకమ్మ, శ్రీరాం హడలిపోయారు. అసలే తిక్క. దగ్గరకు వెళ్తే ఎంతకైనా తెగిస్తుందని గజగజ వణికి పోతూ దూరంగా ఉండిపోయారు.

"ఎంత పురుష అహంకారం డాడీ నీకు! నువ్వు తప్పుచేసి సరిదిద్దుకోవడం మాత్రం నా బాధ్యత అంటున్నావ్! గొప్ప బిజినెస్ మాన్‌వి మరి!" వెటకారంగా అంది.

తలవంచుకున్నాడు శ్రీరాం.

"నా ప్రేమని, నా కలల్ని, నా జీవితాన్నే నాశనం చేసిన కిరాతకుడివి. ఇప్పటికే తాగుబోతువి! తిరుగుబోతువి! అగ్గిపుల్ల అంటించి నన్ను చంపేస్తే ముచ్చటగా మూడో బిరుదు - హంతకుడు - కూడా లభిస్తుంది. రా! అంటించు" గర్జించింది.

విలవిల లాడిపోయాడు శ్రీరాం. ఆయన చేతిలోని అగ్గి పెట్టెని చటుక్కున లాక్కుని "పోనీ, నేనే అంటించుకుంటా" అంటూ అగ్గి పుల్ల వెలిగించింది.

ఒక్కసారిగా వెల్లు వెత్తిన తెగువతో గభాలున కూతురు మీదకు లంఘించి అగ్గి పెట్టె లాక్కుని "వద్దు తల్లీ వద్దు" అని బావురు మంది. దాంతో మెత్తబడిన మృదుల "సరే సరే! ఏడవకు. నేను చావనులే" అని హామీ యిచ్చి అమ్మని సోఫా మీద కూర్చోబెట్టి.

"ఇంట్లో సుఖం లేదని నేనూ బయటకెళ్ళి హరీష్‌తో కాలక్షేపం చేస్తే అల్లుడు మాణిక్యాన్ని సమర్థించినట్టు నువ్వు నన్ను కూడా సమర్థిస్తావా డాడీ!" సూటిగా అడిగింది మృదుల.... ఏం చెబుతాడాయన!

"మగాడివి! నన్నెందుకు సమర్థిస్తావ్! సరే, నీకు రెండు వారాలు గడువు యిస్తున్నా. ఈలోగా నీ మాణిక్యాన్ని ఒప్పించి వైద్య పరీక్ష చేయించు. ఎయిడ్స్ లేదని సర్టిఫికెట్ చూపించు. దొంగ సర్టిఫికెట్ కాదు సుమా! అప్పుడే మా కాపురం నిలిచేది. లేకుంటే - ఎయిడ్స్ రోగితో కాపురం చెయ్యమని నువ్వు కాదు ఆ కోర్టు కూడా శాసించ లేదు!" అంటూ వెనక్కి చూడకుండా బయటకు నడిచింది మృదులా

ఆమె చెప్పిన దానిలో న్యాయం వుందని జీవితంలో మొదటిసారి అనిపించింది శ్రీరాంకి!

* * *

నాలుగు రోజులు ప్రయత్నించి ఐదో రోజు అల్లుడ్ని పట్టుకున్నాడు శ్రీరాం. వైద్య పరీక్ష అనగానే భగ్గుమన్నాడు అల్లుడు. నాకే కాదు, మా వంశానికే అవమానం అని అరిచాడు. విడాకులకైనా సిద్ధం కాని వైద్య పరీక్షకు అంగీకరించేది లేదని తెగేసి చెప్పాడు.

విడాకులకు ముందు భార్యా భర్తలు విడివిడిగా కొంత కాలం ఉండాలి.

అద్దె యింటిలోకి మారింది మృదుల. మనయింటి కొచ్చేయమని తల్లిదండ్రులెంతగానో బ్రతిమాలారు.

"మీ యింట్లో వుంటే మీరు మళ్ళీ రత్నం లాంటి కుర్రాడిని తీసుకొచ్చి పెళ్ళి చేసుకోమని వేధిస్తారు. వద్దంటే పిస్తోలు యిచ్చి బెదిరిస్తారు. సుద్దులు చెబుతారు. ఎందుకొచ్చిన సమస్యలివన్నీ?! మీ జీవన విధానం ఆలోచనలూ, పద్ధతులూ నాకు సరిపడవు. సరిపడని వారితో సహజీవనం దినదినగండమే. ఒకసారి పెళ్ళి చేసి పంపేశాక నేను పరాయిదాన్నే. పరాయి వాళ్ళ కోసం ప్రాకులాట ఎందుకు? ఇప్పటికైనా నా జీవితాన్ని నన్ను మలుచుకోనివ్వండి. విడాకులు రాగానే నా మొదటి పని హరీష్‌తో వివాహం. ఆస్తి కోసమే అతడు నా మీద కన్నేశాడని కదా మీ అభియోగం! ఇప్పుడు నేను ఆస్తిపాస్తులు లేనిదాన్ని. అయినా వివాహానికి హరీష్ అంగీకరించాడు. అతని జీతం మాకు సరిపోతుంది. లేకుంటే నేనూ ఉద్యోగం చేస్తాను. మా బ్రతుకు మేం బ్రతుకుతాం..... ఇంక మీరు వెళ్ళండి."

ఇంక చేసేది లేక అడుగులో అడుగు వేస్తూ గుమ్మం వరకు వెళ్ళారు జానకమ్మ, శ్రీరాం. గుమ్మం దాటి వెనక్కి చూశారు. వెనకనే వచ్చిన మృదుల

"అమ్మా! నాకు డబ్బు పంపి సాయం చేద్దామను కుంటున్నావేమో, పంపకు, నేను తీసుకోను. సంపాదించిందంతా మూట కట్టుకొని మీరే పట్టుకు పోదురుగాని" అంటూ తలుపు మూసేసింది.

### రొమాన్స్

*'సంతోషం' ఫేమ్ గ్రేసీ సింగ్, అనిల్‌కపూర్ కలిసి 'అర్‌మాన్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ స్టేట్స్‌లో జరుగుతోంది. పనిలో పనిగా అనిల్‌కపూర్, గ్రేసీల మధ్య రొమేన్స్ కూడా జోరుగా సాగుతోంది. మాధురీ దీక్షిత్ తరువాత రాణీముఖర్జీతో ప్రేమాయణం సాగించిన అనిల్‌కపూర్ ఇప్పుడు రీసెంట్‌గా గ్రేసీతో ఇదే పనిలో ఉన్నాడట. గ్రేసీ కూడా అనిల్ కౌగిట్లో హ్యాపీగా ఫీలవుతోందట.*

